జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

శనివారం, ఏప్రిల్ 25, 2026 పేజీలు :5








# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

**కేంద్ర, రాష్ట్ర నిధులతో అమలవుతున్న పథకాల వివరాలు పక్కాగా అందించాలి,**

**బ్యాంకింగ్ వ్యవస్థ ప్రజల ఉపాధి అవసరాలకు మరింత సమర్థవంతంగా స్పందించాలి**

**దిశకమిటీ సమావేశంలో నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి**




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఆంధ్రప్రభ ఏప్రిల్ 24 వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో జాప్యానికి తావులేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ(దిశా) కమిటీ ఛైర్మన్ డాక్టర్ మల్లు రవి, అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రదాన సమావేశ మందిరంలో దిశా సమావేశానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు అమరేందర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, పాల్గొన్నారు.ర

# దృఢమైన యువతే వికసిత్ భారత్‌కు బలం

**– క్రీడాస్ఫూర్తితోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యం : గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి బ్యూరో ):**

యువతే బలమైన, ప్రగతిశీల దేశ నిర్మాణానికి అసలైన శక్తి అని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందితే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం అవుతుందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా స్టేడియం గ్రౌండ్స్‌లో ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్--2026" బహుమతి ప్రదానోత్సవానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి, ఓర్పు, క్రమశిక్షణకు మూలాధారమని పేర్కొన్నారు. యువతలోని ఉత్సాహం, పట్టుదల దేశ అభివృద్ధికి బలమైన పునాది వేస్తాయని



# దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

**మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంపీ డాక్టర్ మల్లురవి**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 24

శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ వీరయ్య , అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా 44 మంది దివ్యాంగులకు వాహనాలను పంపిణీ చేశారు. అలాగే డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు 17 ల్యాప్‌టాప్‌లు, 2 సెల్‌ఫోన్లు అందజేశారు. అదనంగా, 20 మంది బాలికలకు సైకిళ్లు, 6 మోటార్ వీల్‌చైర్లు, 10 బ్యాటరీ ట్రైసైకిళ్లు, ఒక బ్యాటరీ ఆటోను లబ్ధిదారులకు అందించారు.

**పాలమూరు నుంచి మరో పోరాటానికి**

# శంఖారావం

**-131వ రాజ్యాంగ సవరణపై అఖిలపక్ష గర్జన**

**- యెన్నం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహబూబ్‌నగర్ నగరంలోని బృందావన్ క్లాసిక్ గార్డెన్‌లో తెలంగాణ సమాఖ్య ఆధ్వర్యంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హాజరై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పాలమూరు గడ్డ



# దృఢమైన యువతే వికసిత్ భారత్‌కు బలం

అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రతిభను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ తరహా క్రీడా ఉత్సవాలు సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు.
"ఖేలో ఇండియా", "ఫిట్ ఇండియా" వంటి కార్యక్రమాలు క్రీడా రంగాన్ని బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రతిభను గుర్తిస్తున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతలో క్రీడలు కేవలం పతకాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి, జాతీయ ఐక్యతకు దోహదపడుతున్నాయని గవర్నర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోని బాలబాలికలకు క్రీడల్లో రాణించే అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు.
యోగా, యుద్ధ కళలు వంటి భారతీయ సంప్రదాయాలు శరీరం-మనస్సు-ఆత్మల సమతుల్యతకు దోహదపడతాయని తెలిపారు. జాతీయ విద్యా విధానం--2020లో క్రీడలను ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చి భవిష్యత్ విజేతలను తీర్చిదిద్దే దిశగా ముందడుగు పడిందన్నారు.
విజేతలకు అభినందనలు తెలిపిన గవర్నర్, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, కోచ్‌లు, తల్లిదండ్రులు, యువ క్రీడాకారులను ప్రత్యేకంగా ప్రశంసించారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ బలమైన, ఐక్య భారతదేశ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

క్రీడలు యువతను సరైన దిశలో నడిపిస్తాయి

గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో "ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్" కీలక పాత్ర పోషిస్తోందని ఎంపీ డీకే అరుణ తెలిపారు. క్రీడలు యువతను సరైన దిశలో నడిపిస్తాయని, కేంద్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.
మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఈ క్రీడలను ఈ నెల 9 నుంచి 15 వరకు మండల స్థాయిలో, 15 నుంచి 20 వరకు అసెంబ్లీ స్థాయిలో, 21, 22 తేదీల్లో పార్లమెంటరీ స్థాయిలో నిర్వహించినట్లు తెలిపారు.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గవర్నర్‌కు స్వాగతం తెలియజేస్తూ, ఈ మహోత్సవం ద్వారా విద్యార్థుల్లో టీంవర్క్, క్రమశిక్షణ, సామాజిక చైతన్యం వంటి విలువలు పెంపొందుతాయని అన్నారు. దేశంలో క్రీడల అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపన వంటి చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో క్రీడలను ప్రోత్సహిస్తే యువతలో సానుకూల మార్పు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ దరావత్ జానకి, నగర మేయర్ మమత, ప్రజాప్రతినిధులు, అంతర్జాతీయ మహిళా క్రికెటర్లు, క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకులు పాల్గొన్నారు. అంతకుముందు ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ వద్ద గవర్నర్‌కు ఎంపీ డీకే అరుణ, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ జానకి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

## పాలమూరు నుంచి మరో పోరాటానికి

# శంఖారావం

నుంచి మరో ప్రజా పోరాటానికి శంఖారావం పూరిస్తున్నాం" అంటూ ఉద్యమానికి పిలుపునిచ్చారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా ఆరోపించారు. ఈ బిల్లుల అమలు వల్ల దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలు మరియు పంజాబ్ వంటి ప్రాంతాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును 2023లో ఆమోదించినప్పటికీ, అమలును 2034 వరకు వాయిదా వేయడం సరైంది కాదని, వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా ఎన్నికల లాభాల కోసం ఈ బిల్లులను తీసుకువచ్చారని విమర్శించిన ఆయన, మహిళల ఓట్లు దక్కించుకోవడమే కేంద్ర లక్ష్యమని ఆరోపించారు. ఈ బిల్లు అమలైతే దేశ ఐక్యతకే ముప్పు తలెత్తే అవకాశముందని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర అనంతరం "జనాభాకు అనుగుణంగా రాజకీయ వాటా" అనే భావనను ముందుకు తెచ్చారని గుర్తు చేశారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని, కులగణన ద్వారా చట్టబద్ధంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపినప్పటికీ, కేంద్రం అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. డీలిమిటేషన్ జరిగితే బీసీల రిజర్వేషన్లు మరింత ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. "42 శాతం బీసీ రిజర్వేషన్లు" ప్రధాన నినాదంగా ప్రకటిస్తూ, సామాజిక న్యాయం సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. బీజేపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, సోషల్ మీడియా ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను అడ్డుకోవాలని సూచించారు.
రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి అఖిలపక్ష సమావేశాలు నిర్వహించి ఉద్యమాన్ని తెలంగాణ నుంచి దేశవ్యాప్తంగా విస్తరించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. దక్షిణ భారత రాష్ట్రాల హక్కులను కాపాడేందుకు డీలిమిటేషన్‌లో న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, పాశం యాదగిరి, జాన్ వెస్లీ, శారదాగౌడ్, కిల్లె గోపాల్, రఫీ, మున్నూరు రవి, మైత్రి యాదయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



ప్రభుత్వం దివ్యాంగుల జీవనోపాధిని మెరుగుపర్చడం, వారి స్వయం ఆధారిత జీవనానికి తోడ్పడడం లక్ష్యంగా ఈ ఉపకరణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ,........ దివ్యాంగులను వ్యక్తిగతంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వారికి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి దివ్యాంగుడికి అవసరమైన ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ,........ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అవుతున్నాయని, క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానంగా దివ్యాంగుల సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని, దివ్యాంగులు సమాజంలో ఎవరికీ తీసిపోరని, వారికి అందరితో సమానంగా గౌరవం, అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, వారిని స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహించేందుకు మరిన్ని వినూత్న పథకాలను ప్రవేశపెడతామని , ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు, సాయం నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.



## అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

ఉపాధి సృష్టి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలులో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ (పీఎంఈజీపీ) వంటి పథకాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఈ నేపథ్యంలో ప్రతి బ్యాంకు తమ పరిధిలో ఉన్న లబ్ధిదారులకు ఎమ్ఎస్ఎంఈలకు ప్రాధాన్యతనిస్తూ రుణాల మంజూరులో వేగం పెంచాలని చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుందని పేర్కొంటూ, ప్రధానమంత్రి ముద్ర యోజన (ముద్ర యోజన), ప్రధానమంత్రి విశ్వకర్మ (పీఎం విశ్వకర్మ) వంటి పథకాల కింద అర్హులైన వారికి తక్షణమే రుణాలు అందించాలన్నారు.
అదేవిధంగా, ఇప్పటికే ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద ఆమోదం పొందిన రుణ దరఖాస్తులకు ఆశించిన స్థాయిలో రుణాలు అందించకపోవడం పట్ల ఎంపీ మల్లు రవి అసంతృప్తి వ్యక్తం చేశారు.
సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలకు వెంటనే పరిష్కరించి, లబ్ధిదారులు తమ వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని బ్యాంక్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్యాంకర్లు కేవలం రుణాల మంజూరుకు మాత్రమే పరిమితం కాకుండా, లబ్ధిదారులకు మార్గదర్శకత్వం కూడా అందించాలని ఎంపీ మల్లు రవి సూచించారు. వ్యాపార ప్రణాళికలు రూపొందించడం, రుణ వినియోగం, తిరిగి చెల్లింపు విధానాలపై అవగాహన కల్పించడం ద్వారా స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ,సమగ్రంగా చూస్తే, ఉపాధి సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు బ్యాంకింగ్ రంగం చురుకుదనం ప్రదర్శించాలని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఎంపీ డాక్టర్ మల్లు రవి జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై పలు కీలక శాఖల అధికారులతో విస్తృత సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.
జరిగిన దిశ ఈ సమావేశంలో బ్యాంకింగ్ రంగం నుండి జాతీయ రహదారులు, రోడ్లు ు భవనాల నిర్మాణం, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి, నీటిపారుదల శాఖ ప్రాజెక్టులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, ఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ శాఖ పనితీరుపై అధికారులు సమగ్ర నివేదికలు సమర్పించారు. మిషన్ భగీరథ అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఎంపీ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా ఎక్కడా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
విద్యా రంగానికి సంబంధించిన అంశాలపై కూడా సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీలు), ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ గురుకుల పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఫలితాలు, మౌలిక సదుపాయాలపై ఎంపీ సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంతో పాటు, వసతి, ఆహారం, భద్రత వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖలకు చెందిన వసతి గృహాల పరిస్థితిపై కూడా ప్రత్యేకంగా చర్చిస్తూ, అక్కడి పరిస్థితులను తరచుగా పర్యవేక్షించాలని సూచించారు.
సంక్షేమ పథకాల అమలుపై సమీక్షిస్తూ ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మైనారిటీ సంక్షేమ శాఖల పనితీరును పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా, సమయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ గారు అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్యాంకింగ్ రంగం ద్వారా రుణాల మంజూరు, స్వయం ఉపాధి అవకాశాల పెంపుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.
వైద్య ఆరోగ్యశాఖ, మెడికల్ కళాశాల, నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సేవలపై కూడా ఎంపీ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది లభ్యత, ఔషధాల సరఫరా, పరికరాల వినియోగం, అత్యవసర సేవల సామర్థ్యంపై అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.
గ్రామీణ అభివృద్ధి శాఖ పనులపై సమీక్ష నిర్వహిస్తూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పల్లె ప్రగతి కార్యక్రమాలు, ఉపాధి హామీ పథకాల అమలు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ సూచించారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువుల్లో పూర్తి కావాలని, పనుల నాణ్యతపై రాజీ పడకూడదని అధికారులను హెచ్చరించారు.

# జట్టప్రోల్ గ్రామంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు

## మాజీ సర్పంచ్ ఎస్.కె కాజా.

**కొల్లాపూర్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో శ్రీ రాజా ఆదిత్య లక్ష్మణరావు ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ ఆధ్వర్యంలో జరగబోయే బ్రహ్మోత్సవాలు, శ్రీ మదన వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికలు గ్రామాలలో డెలివరీ. అనంతరం శ్రీమతే రామానుజాయ నామం రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన వేణుగోపాల పరబ్రహ్మ నామం శ్రీ మదన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి అని గ్రామ ఎస్.కె కాజా మాజీ సర్పంచ్ వివరించారు. అనంతరం1948 జటప్రోలు సంస్థానం అనంతరం సుమారు 75 సం॥రాల తరువాత ప్రస్తుత రాజు శ్రీమాన్ రాజా ఆదిత్య లక్ష్మణరావు.

స్థల పురాణ ప్రాశ్యస్త్రము

శ్రీ రామాయణ కాలం నుండి జటప్రోలు స్థలపురాణం ప్రారంభమైనది. దీనికి జరాయువు క్షేత్రమని పురాణ వ్యవహారము ఇది భవిష్యత్ పురాణంలోని విష్ణు రహస్య ఖండములో మదనగోపాల మహాత్యములో చెప్పబడినది, మరియు పాండ్యరాజుకు కశ్చపాది మహర్షులు చెప్పినట్లుగా ప్రమాణము రావణాసురుడు సీతను అపహరించి లంకకు చేరవేయు సమయమున జరాయువు రెక్క తెగి ఈ ప్రాంతములో పడినందున ఆ గుర్తుగా. జటేశ్వర దేవాలయమును నిర్మంచినారట పురాణాలు చెబుతున్నాయని గ్రామ మాజీ సర్పంచ్ ఎస్.కె కాజా మాట్లాడారు.

సురభి వంశ చరిత్ర ప్రకారము 16వ శతాబ్ధములో జటప్రోలులో ప్రస్తుత శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ మదనగోపాల స్వామి ఆలయం విజయనగర రాజుల శైలిలో నిర్మించబడినది అని పురాణాలు చెబుతున్నాయి.

ఈ ఆలయము పూర్తిగా రాతితో నిర్మతమైనది, శిలలు అద్భుత చిత్రాలతో అలరారుచున్నవి ఆలయ విమానము పై జరాయువును చెక్కినారు

మరియు శిల్పచాతుర్యం అమోఘమైనది శ్రీ రాజా మాదవ రాయులు గారు శ్రీ కృష్ణదేవరాయ కాలం నాటి కలిపండితుల పోషణకు ధీటుగా కవిపండితులను ఆదరించిరి దక్షిణ కాంచీపురము నుండి అర్హకులను తెప్పించి స్థానాచార్యులుగా చేసి తెంగల సాంప్రదాయమును ఈ రోజుకు పాలిస్తున్నారు. ఈ రోజు వరకు ఈ క్షేత్రము నందు సురభి వంశస్తుల రాజులచే పూజలు నిర్వహించబడుచున్నది.

ఈ ఆలయం శ్రీశైలం డ్యాక్ వాటర్ డ్యాంలో ముంపునకు గురికావడం వల్లజలమయమైనటువంటి ఆ కట్టడాలను అధునాత ఆలోచనతో వెతకి తీసి మందిర నిర్మాణం, 1989లో రాజా సురభి వెంకట కుమార కృష్ణ దాల ఆదిత్య





లక్ష్మారావు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయరు స్వామి వారి ఆశీస్సులతో శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ మదన గోపాలస్వామి వారి విగ్రహాలను పునఃప్రతిష్టించిరి.

ఈ ఆలయ రాజగోపురము చాలాసంవత్సరములకుగాని పూర్తి కాలేదు. 1999 సం॥రములో రాజా శ్రీ సురభి వెంకట కుమార బాల ఆదిత్య లక్ష్మారావు గారి ఆధ్వర్యంలో గోపుర నిర్మణము జరిగి కలశ స్థాపన గానించబడినది.

ఈ ఆలయములో పూర్వము సురభి వంశస్తులైన శ్రీ రాజా రెండవ లక్ష్మారావు గారు రథమును తయారు చేయించినారు. శ్రీశైలం ముంపు కారణంగా శిథిలావస్థలోవున్న అట్టి రథాన్ని ఆర్కియాలజీ వార అప్పగించుటం జరిగింది తిరిగి 2023వ సంవత్సరంలో శ్రీ రాజా ఎస్.వి.కె.కె.బి ఆదిత్య లక్ష్మారావు గారు, నూతన రథాన్ని (తేరు) తయారు చేయించినారు. రాష్ట్రము నలుమూల నుండి తండాలు తండాలుగా అధిక సంఖ్యలో భక్త జనాలు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు అని గ్రామ ప్రజలు గ్రామ మాజీ సర్పంచ్ వివరించారు.

# కోటకొండ లో పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ సభ



**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)**

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఈరోజు కోటకొండ గ్రామంలో గ్రామ సర్పంచ్ వెంకట రాములు గౌడ్ గారి అధ్యక్షతన, గ్రామ కార్యదర్శి చాణుక్య రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ గ్రామ సభలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్మాణం గురించి, ప్రజాస్వామ్య వికేంద్రీకరణ గురించి, ప్రజల భాగస్వామ్యం, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన గురించి, సమగ్ర సుస్థిరమైన గ్రామ అభివృద్ధి గురించి, గ్రామస్థాయిలో అభివృద్ధి ప్రణాళికను ఏర్పాటు చేసుకోవడం గురించి, బలమైన గ్రామపంచాయతీలే అభివృద్ధి సాధించగలవని అధికారులు తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయతీ పాలకవర్గము, గ్రామ ప్రజలు, గ్రామస్థాయి అధికారులు అందరూ కూడా తోడ్పడగలరని గ్రామ సభను ఉద్దేశించి సర్పంచ్ గారు తెలియజేశారు. ఈరోజు జరిగిన గ్రామసభలో వార్డు సభ్యులు గాజుల భగవాన్ శంకర్, అంగడెల్లి పరుశురాం, దాసరి అనితమ్మ, కమ్మరి మహేష్ మరియు మాజీ వార్డు సభ్యులు జ.మల్లేష్, అంగన్వాడి టీచర్లు వెంకటలక్ష్మి, అంజమ్మ, రుక్మిణి, నిర్మల, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐకెపి సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

## 108 అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లీ.శిశువు క్షేమం



**చిన్నంబావి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన ఒక గర్భిణి మహిళకు మార్గమధ్యంలోనే 108 అంబులెన్స్‌లో సుఖప్రసవం జరిగింది. తల్లి, శిశువు క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. లక్ష్మిపల్లి గ్రామానికి చెందిన అనిత 22 అనే మహిళను ప్రసవ నొప్పులతో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలోనే అంబులెన్స్‌లోనే ప్రసవం జరిగింది. అంబులెన్స్ పైలెట్ నరేందర్ యాదవ్, ఈఎంటీ.రాఘవేందర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి, సురక్షితంగా డెలివరీని పూర్తి చేశారు. పండంటి మగ శిశువు జన్మించాడు. తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని, తదుపరి వైద్య సంరక్షణ కోసం వారిని అనంతరం వనపర్తి మాతా-శిశు సంక్షేమ. ఆసుపత్రికి తరలించామని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. కుటుంబ సభ్యులు అంబులెన్స్ సిబ్బంది సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్, వనపర్తి జిల్లా మేనేజర్ రత్నమయ్యలు అంబులెన్స్ సిబ్బంది సేవలను ప్రశంసించారు.

# కోటకొండలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం





**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వారి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి డైరెక్టర్ శరణప్ప కోటకొండ ఐకెపి మహిళా సంఘం 1 ఆధ్వర్యంలో ఒక వరి కొనుగోలు కేంద్రం, అభిరామి రైతు ఉత్పత్తి దారుల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ వరి కొనుగోలు కేంద్రాల దగ్గరికి వరి పంట ఇవ్వాలని ప్రభుత్వం రైతులకు లాభాదాయక మద్దతు ధర ఇస్తుందని కాబట్టి రైతులందరూ వరి పంట కొనుగోలు కేంద్రాలకే వరి పంట ఇవ్వాలని, రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు రైతులకు , రైతులు తమకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని అన్నారు , అలాగే వరి కొనుగోలు కేంద్రాలు వారు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రైతులు వచ్చిన వారికి తాగడానికి మంచినీరు సంచులు అన్ని అందుబాటులో ఉంచాలని వారికి కూడా సూచన చేశారు, ఈ కార్యక్రమంలో కోటకొండ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్, మాజీ సర్పంచ్ జయలక్ష్మి, తిరుమలాపురం సర్పంచ్ లక్ష్మయ్య ఉపసర్పంచ్ రాజు ఊట కుంట తండా సర్పంచ్ వెంకట నాయక్, బండ గుండ సర్పంచి రాంచందర్, అభంగాపురం సర్పంచ్ రవి, అధికార ప్రతిపక్షాల అన్ని గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ఆగి ఉన్న బస్సును ఢీకొని యువకుడి దుర్మరణం

మహమ్మదాబాద్, ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి ) మహమ్మదాబాద్ మండలం మొకర్లబాద్ గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం అంతారం సమీపంలోని చింతలకుంట తాండాకు చెందిన శ్రీను (26) మహబూబ్‌నగర్‌లో తన పనులు ముగించుకొని స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు.

మొకర్లబాద్ గేటు వద్ద ప్రయాణికులను దించేందుకు ఆగి ఉన్న బస్సును వెనుక నుంచి ఢీకొనడంతో శ్రీను తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మే డే ఉత్తమ సురక్షిత అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట, ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)**

మే డే పురస్కారాలను పురస్కరించుకుని పరిశ్రమల రంగంలో 'ఉత్తమ సురక్షిత అవార్డుల' ఎంపిక కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నారాయణపేట జిల్లా కార్మిక శాఖ అధికారి పి. మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని పరిశ్రమల యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, అర్హత గల వారు తమ దరఖాస్తులను ఈ నెల 27వ తేదీలోపు జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నిర్ణీత గడువులోపు దరఖాస్తులు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు.

# ఆర్టీసీ కార్మికులను..ప్రభుత్వంలో విలీనం చేయాలి?

**- సిఐటియు ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం**

**- ఆర్టీసీ కార్మికులు గొంతెమ్మ కోరికలు ఏమి కోరలేదు**

**- సిఐటియు నాయకుడు శంకర్ నాయక్**



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి )**

తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల గా గుర్తించి ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వంలో విలీనం చేయాలని సిఐటియు నాయకుడు శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఆర్టీసీ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 50 రోజుల పైన తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, జెఏసి ఆధ్వర్యంలో సమ్మె కొనసాగిస్తే... అప్పటి కెసిఆర్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహార శైలిని అవలంబించిందని శంకర్ నాయక్ పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనైనా కార్మికులు కర్షకులతో పెట్టుకున్న ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని ఆయన ఆరోపించారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి సర్కారు కూడా ఆర్టీసీ కార్మికుల కోరికలు నెరవేరుస్తూ... మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వీలినం చేస్తామన్న మాట గాలి మాటగా మిగిలిందన్నారు. ఆర్టీసీ కార్మికులు తమకు చెందాల్సిన న్యాయపరమైన కోరికలనే కోరారు తప్ప... గొంతమ్మ కోరికల వేమి కోరలేదని.. ప్రభుత్వం ఎందుకు పరిష్కరించడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు

## భక్తి, సేవా స్ఫూర్తితో జడ్చర్లలో ఘనంగా శ్రీ సత్యసాయి బాబా ఆరాధన దినోత్సవం



**జడ్చర్ల, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి**

భక్తి, సేవా భావాలు ఏకమై ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిండిన వాతావరణంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 15వ ఆరాధన దినోత్సవాన్ని జడ్చర్లలోని శ్రీ సత్య సాయి సేవా సమితి ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామునే భక్తుల సందడి మొదలైంది. ఉదయం 5 గంటల నుంచి ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన కార్యక్రమాలు ఆధ్యాత్మికతను అలుముకున్నాయి. అనంతరం స్వామి వారి పాదుకలకు క్షీరాభిషేకం నిర్వహించి, అష్టోత్తర పూజలతో భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు స్వామి స్మరణలో లీనమై, ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు.తరువాత ఉదయం 10.30 గంటలకు బాదేపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ప్రధాన కార్యక్రమాలు కొనసాగాయి. వేద పఠనం, భజన, సత్సంగం, హారతి కార్యక్రమాలు ఎంతో వైభవంగా జరిగాయి. భక్తుల గళంలో వినిపించిన భజనలు, వేద మంత్రోచ్చారణలు ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంలా మార్చాయి. అనంతరం నిర్వహించిన మహా నారాయణ సేవా కార్యక్రమంలో భాగంగా వందలాది మందికి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా సమితి సభ్యులు "మనుషుల సేవే మాధవ సేవ" అనే సందేశాన్ని స్పష్టంగా చాటి చెప్పారు.

ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి ఆల్వాల్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, మార్కెట్ కమిటీ కార్యదర్శి, డైరెక్టర్లు, రైతులు, సాయి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, స్వామి వారు చూపిన "ప్రేమ -- సేవ" మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. "అందరిని ప్రేమించు -- అందరిని సేవించు" అనే మహోన్నత సిద్ధాంతం సమాజానికి మార్గదర్శకమని వారు పేర్కొన్నారు. అలాగే "ఎవశ్రీజూ జుజవతీ, ఎబతీ చీవజవతీ" అనే స్వామి బోధనలు ప్రతి మనిషి జీవితంలో అమలు చేస్తే సమాజంలో శాంతి, సౌహార్దం నెలకొంటాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం నిర్వహణలో సేవా సమితి కన్వీనర్ రామకృష్ణ గారు, జిల్లా పదాధికారులు, సమితి పదాధికారులు, సభ్యులు విశేష కృషి చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సమితి సేవా నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తామని తెలిపారు. మొత్తంగా ఈ ఆరాధన దినోత్సవం జడ్చర్లలో భక్తి, సేవ, సమానత్వం అనే విలువలను మరోసారి గుర్తు చేస్తూ, సాయి సందేశాన్ని ప్రజల్లో మరింతగా విస్తరింపజేసిన ఆధ్యాత్మిక మహోత్సవంగా నిలిచింది.

## ఘనంగా శ్రీ శేషదాసుల రథోత్సవం

**హాజరైన టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ ఆనంద తీర్థచార్**



**మల్దకల్ ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):**

అపరోక్ష జ్ఞాని మల్దకల్ శ్రీశేష దాసుల ఆరాధన ఉత్సవాలలో మధ్య ఆరాధన సందర్భంగా పవమాన హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి ఆనంద తీర్థ చారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శేషదాసుల ఉత్సవ విగ్రహానికి ధీరేంద్రదాస్ రాఘవేంద్ర దాస్ విష్ణు పూజలు నిర్వహించి రథోత్సవం అంగారంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం దాసుల వారి కట్ట దగ్గర పురాణ ప్రవచనాలను పండితులు భక్తులకు వివరించారు.అనంతరం గంగాకేడ్ వెంకోబారావు నారాయణరావు వరదేంద్ర ఆధ్వర్యంలో సంగీత కచేరి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,శేష గిరి రావు,చింతరేవుల దేవాలయ చైర్మన్ గిరి రావు,పట్వారీ అరవిందరావు,బాబురావు,శ్రీకాంత్,చాగాపురం ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.ఉత్సవాలకు వచ్చిన భక్తులకు కోయిల్దిన్నె వెంకటేశ్వరరావు మజ్జిగ పంపిణీ చేశారు.



## దోరేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం

**పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం:మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుళ్ల నర్సిములు**





**మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్24:**

నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని దొరేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ కెనవిత అశోక్ గౌడ్ మూడు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పిఎసిఎస్ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుల్ల నర్సింలు హాజరయ్యారు.ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు గౌరవప్రదమైన నివాసాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు గృహ నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజయ్య, హౌసింగ్ ఎ ఈ శాంత కుమార్,ఉప సర్పంచ్ కె నరేష్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండి మౌలానా, బసంత్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, రామకృష్ణ చారి,మోహన్ తదితరులు హాజరయ్యారు.

## వేసవి సెలవుల్లో ఊరికి వెళ్తున్నారా?జాగ్రత్త

## ఎస్సై నాగశేఖర్ రెడ్డి



వడ్డేపల్లి ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):వేసవి సెలవుల నేపథ్యంలో ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లే సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని శాంతినగర్ ఎస్ఐ సూచించారు.పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పాటు దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున,ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ,విలువైన వస్తువులపై నిఘా ఇళ్లలో భారీగా నగదు,బంగారు ఆభరణాలను ఉంచడం ఏమాత్రం క్షేమకరం కాదని ఎస్ఐ స్పష్టం చేశారు.విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని,ఒకవేళ ఇంట్లోనే ఉంచాల్సి వస్తే పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ప్రస్తుత కాలంలో భద్రత కోసం ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.ఇవి దొంగతనాల నివారణకు,నిందితులను పట్టుకోవడానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.పొరుగువారికి సమాచారంప్రయాణానికి ముందు తమ నమ్మకమైన పొరుగువారికి సమాచారం అందించాలని,ఇంటి పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చేలా వారితో సమన్వయం చేసుకోవాలని ఆయన అన్నారు,"చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద నష్టానికి దారితీస్తుంది.ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా నేరాలను అరికట్టవచ్చు.సుదీర్ఘ కాలం పాటు ఊరికి వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇస్తే,ఆయా ప్రాంతాల్లో గస్తీని పెంచుతాము,"అని శాంతినగర్ ఎస్ఐ నాగ శేఖర్ రెడ్డి వివరించారు. దొంగతనాల నియంత్రణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని,అనుమానితులు కనిపిస్తే వెంటనే డైల్ 100 లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీ కార్మికులపై ప్రభుత్వం సాగిస్తున్న అణచివేతను సహించదు

## కాలయాపన కమిటీలను రద్దు చేసి తక్షణమే ఆర్టీసీ విలీన హామీని నెరవేర్చాలి.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు షేక్ షావలి







కొల్లాపూర్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి

కొల్లాపూర్ ఆర్టీసీ డిపో ఎదురుగా ఆర్టీసీ కార్మికుల సమ్మె మద్దతు తెలిపిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ షావలి. మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు మూడవరోజు సమ్మెలు కొనసాగిస్తున్న సందర్భంగా రాజ్యాధికార పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు కొల్లాపూర్ ఆర్టీసీ కార్మికులకు మద్దతు తెలిపిన రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు.తెలంగాణ రాష్ట్ర రవాణా వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఆర్టీసీ కార్మికులను రోడ్డుపైకి లాగి వారి పొట్ట కొడుతున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆర్టీసీ కార్మిక యూనియన్ కార్మికుల తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా రాజ్యాధికార పార్టీ ఖండిస్తుంది, కొల్లాపూర్ ఆర్టీసీ డిపో ఆర్టీసీ కార్మికులు మూడవరోజు నిరాహార దీక్షలు కొనసాగిస్తున్న సందర్భంగా కొల్లాపూర్ ఆర్టీసీ యూనియన్లు తో రాష్ట్ర ప్రభుత్వము చర్చలు జరుపుతూ మాటలు మంతనాలు మాట్లాడతామని చెప్పడం ఎంతవరకు సరికాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చనిపోయిన ఆర్టీసీ బాధితుని కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం కింద కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజ్యాధికార పార్టీ హెచ్చరించారు.గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా 60 వేల మంది కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం సమ్మె చేస్తుంటే, ప్రభుత్వం కనీసం స్పందించకుండా నలుగురు ఐఏఎస్ అధికారుల కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆర్టీసీ యూనియన్ల తరఫున రాజ్యాధికార పార్టీ విమర్శించారు. యూనియన్ వారు బస్ డిపో దగ్గర ఆర్టీసీ కార్మికుల ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. కార్మికులపై కక్షసాధింపు చర్యలు హేయనీయం అన్నారు. ఆర్టీసీలో పనిచేస్తున్న 90 శాతం మంది డ్రైవర్లు కండక్టర్లు మెకానిక్కులు ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చెందినవారేననీ మాట్లాడారు.కార్మికుల పెన్షన్ సొమ్ము సొమ్ము ఏమైందనీ ప్రభుత్వాన్ని నిలదీశారు.కార్మికులు తమ పిల్లల పెళ్లిళ్ల కోసం చదువుల కోసం దాచుకున్న సి.సి.ఎస్, పీఎఫ్. సొమ్ము సుమారు ?3,000 కోట్లను ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించి, ప్రభుత్వం జీతాలు ఇవ్వడానికి నిధులు లేవని చెప్పడం పచ్చి అబద్ధమని గర్జించారు. ఇది కార్మికులపై సాగిస్తున్న ఆర్థిక ఉగ్రవాదం కాదా అని ప్రశ్నించారు కమిటీలు కేవలం కంటితుడుపు చర్యగానే అభివర్ణించారు. 2023లో అసెంబ్లీ సాక్షిగా చేసిన ఆర్టీసీ విలీన హామీ చట్టాన్ని అమలు చేయడానికి మళ్ళీ కొత్త కమిటీలు ఎందుకనీ విమర్శించారు.? ప్రభుత్వం దగ్గర చిత్తశుద్ధి ఉంటే తక్షణమే సర్వీస్ రూల్స్ ఖరారు చేసి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ డిమాండ్ చేశారు. సమ్మె వల్ల కోట్లాది మంది సామాన్య ప్రయాణికులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు కార్మికులు బాధ్యులు కారనీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. పంతాలకు పోయి చర్చలు జరపకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వమే దీనికి పూర్తి బాధ్యత వహించాలనీ అన్నారు.

ఐఏఎస్ అధికారుల కమిటీతో సంబంధం లేకుండా తక్షణమే కార్మికులతో నేరుగా చర్చలు జరపాలి.

పెండింగ్‌లో ఉన్న 2017, 2021 వేతన సవరణలను పిఆర్సి వెంటనే అమలు చేయాలి.కార్మికుల జజూ, పిఎఫ్ బకాయిలను వడ్డీతో సహా విడుదల చేయాలి ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడకుంటే ఆర్టీసీ కార్మికుల తరపున నిలబడి రాష్ట్రవ్యాప్తంగా మరింత అద్భుతం చేస్తానని, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

# ఆర్టీసీ సమ్మెకు సిపిఎం మద్దతు

అచ్చంపేట ఏప్రిల్ 24( ప్రజా జ్యోతి )

ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేసి ఆధ్వర్యంలో గురువారం మూడవరోజు సమ్మెకి సిపిఎం అచ్చంపేట మండల కమిటీ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది

ఈ సందర్భంగా సిపిఎం అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధశీ సైదులు మాట్లాడుతూ.. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చెయ్యాలి ఉద్యోగలు భర్తీ కార్మికుల బకాయిలు చెల్లింపులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు కార్మిక సంఘ ఎన్నికల్లో మరియు హౌట్ సోర్సింగ్ కార్మికుల ను రెగ్యు లార్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిపాడ్ చేశారు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలుపుకోవాలని వారు కోరారు ఎన్నికల్లో వచ్చిన హామీలను నెరవేర్చి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని మరియు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు కార్మికులకు పెండింగ్లో ఉన్న 400 వందల కోట్లను. బకాయిలను చెల్లించి ఆర్టీసీ సంస్థను ఆర్థిక సంక్షోభం నుండి రక్షించాలని కోరారు ఆర్టీసీ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించి సమ్మెను విరవింప చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## సమాజానికి దిక్సూచి రమేష్: సుజాత ప్రశంసలు

**చిన్నంబావి, ఏప్రిల్ 24, (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం గ్రామంలో దళిత హక్కుల సాధన కోసం దీర్ఘకాలంగా పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్‌కు లభించిన'దళితరత్న' అవార్డు సందర్భంగా ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మండల బీఎస్పీ మహిళా అధ్యక్షురాలు బండారి సుజాత కుటుంబ సమేతంగా పాల్గొని రమేష్‌ను సత్కరించారు. శాలువా కప్పి, పూలమాలతో అభినందనలు తెలిపారు.విద్యార్థి దశ నుంచే ఉద్యమ బాట పట్టిన రమేష్ గత రెండు దశాబ్దాలుగా దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “రమేష్ లాంటి నాయకులు సమాజానికి దిక్సూచి. ఆయనకు లభించిన దళితరత్న అవార్డు ఉద్యమానికి దక్కిన గౌరవం.భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకుంటూ యువతకు ఆదర్శంగా నిలవాలి” అని ఆకాంక్షించారు.



## ప్రభుత్వ వైఫల్యం వల్లే కార్మికులు రోడ్డుపైకి

### – మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గువ్వల బాలరాజ్

అచ్చంపేట ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం వల్లే నేడు ఆర్టీసీ కార్మికులు కర్షకులు రోడ్డుపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గువ్వల బాలరాజ్ స్పష్టం చేశారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ హాజరై, కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు రాత్రింబవలు ప్రజల కోసం కష్టపడుతుంటే..? కార్మికులకు రోడ్డుపైకి తీసుకొని రావడం ఇది ముమ్మాటికీ దుర్మార్గమైన హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలోని టీజీఎస్ఆర్టిసి ని ప్రభుత్వంలో పూర్తిగా విలీనం చేసి, ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే మాదిరిగా పిఆర్సి 2021 వేతన సవరణ బకాయిలు , 30% ఫిట్మెంట్తో వెంటనే చెల్లించాలని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా 2024 పిఆర్సి ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ బస్సులతో ప్రవేటీకరణ చేయకుండా ఆర్టీసీ సమస్త ద్వారా నూతన ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని ఈ సందర్భంగా ఆయన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ సూచించారు. పని వత్తుడి నుంచి కార్మికులను విముక్తి చేసే విధంగా ఆర్టీసీ సమస్యలు వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. అదే మాదిరిగా ఇటీవల చేసిన అడ్డగోలు అంతర్ జోనల్ బదిలీలను వెంటనే వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కాగా తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు కర్షకులు తమ ప్రాణాలను సైతం తెగించి సమ్మె చేస్తుంటే.. అది ప్రభుత్వ వైఫల్యమే అని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి కార్మికుల పక్షాన వాళ్ళ సమస్యలను వారి డిమాండ్లను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేస్తామని కార్మికుల సమక్షంలో ఆయన హెచ్చరించారు. ఆయన వెంట బిజెపి శ్రేణులు మండికారి బాలాజీ, శంకర్ మాదిగ, జేఏసీ నాయకులు సిఐటియు నాయకులు, శంకర్ నాయక్ మల్లేష్ తదితరుల పాల్గొన్నారు



## ఆర్టీసీ ఉద్యోగుల హక్కులను కాల రాయడం సమంజసం కాదు

**ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి**

**ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ అమలు పరచాలి..**

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి...**

**కల్వకుర్తి,ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల హక్కులను కాలరాస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాసరెడ్డి దుయ్యబట్టారు. శుక్రవారం ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కాటన్ మిల్ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి గారితో కలిసి సమ్మెలో పాల్గొన్నరు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని బస్సు కండక్టర్లకు డ్రైవర్లకు ఇతర సిబ్బందికి వేతన సవరణ చేసి వారిని అన్ని విధాల ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రథచక్రాలను అడ్డుకోవడం అంటే అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అన్నారు. డ్రైవర్లు కండక్టర్లతో వ్యక్తి చాకిరీ చేయించుకుంటూ వారికి సరైన విధంగా జీతాలు ఉద్యోగ భద్రత కల్పించకపోవడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా తమ హక్కులు వినియోగించుకొని సమ్మె చేస్తున్న కార్మికులపై నిర్బంధం విధించడం ప్రభుత్వం నిరంకుశ విధానానికి నిదర్శనమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా తమ హక్కులను రక్షించుకునేందుకు ఉద్యమం చేస్తున్న ఆర్టీసీ కార్మికులు ఏర్పాటు చేసుకున్న టెంట్లను పోలీసుల చేత తొలగించడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. అంతేకాకుండా కనీసం కండక్టర్లు ఆర్టీసీ ఉద్యోగులు వండుకున్న అన్నాన్ని కూడా తిన నీవ్వకపోవడం బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు భావనల మధు, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీలు నిరంజన్, లింగం, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగయ్య, రాజు అశోక్ అంజి మాస్టర్, రాజు, అశోక్,

జిల్లా జేఏసీ నేత దార సుందర్, రవీందర్, జగదీశ్వర్, ప్రకాష్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

